క్లుప్తంగా

పలు ఆలయాల్లో ధనుర్మాస పూజలు



రెంటచింతల: మహా విష్ణువు అనుగ్రహం కోసమే భక్తులు ధనుర్మాస పూజలు చేస్తారని రెంటాల శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు పూరిమెట్ల శేష భట్టాచార్యులు అన్నారు. బుధవారం మండలంలోని రెంటాల గ్రామం శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం, రెంటచింతలలో వేంచేసిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయం, తుమ్మకోట గ్రామంలోని జనార్ధనస్వామి ఆలయంలో వేకువజాము నుంచి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు నిర్వహించారు.

పేదలకు రగ్గులు పంపిణీ



మాచర్ల: పట్టణంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రామకృష్ణ సేవా సమితి, మాచర్ల వారి ఆధ్వర్యంలో వృద్ధులు, గిరిజన మహిళలు, చిన్నారులకు బుధవారం రగ్గులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కమిషనర్ డి.వేణుబాబు, డాక్టర్ చల్లా వెంకటేశ్వర్లు, సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వేణుబాబు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పేదలకు అన్నదానం, వివిధ సేవా కార్యక్రమాలు సేవా సమితి నిర్వహించటం సంతోషకరమన్నారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కల్పన, అఖిల్ సహాయంతో రగ్గులు పంపిణీ చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లాయర్ బీవీఎస్ రెడ్డి, రామయ్య, నిఖిల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

సీతారామాలయంలో అన్నదానం



విజయపురిసౌత్: నూతన సంవత్సరం పురస్కరించుకొని విజయపురిసౌత్ రామాలయంలో బుధవారం అన్నదానం, తిరుపతి డైరీలు, క్యాలెండర్ల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామస్తులు ఎం.సుబ్బలక్ష్మి, ఎంపీ రమణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ధనుర్మాసం, నూతన సంవత్సరం పురస్కరించుకొని ప్రత్యేక పూజల అనంతరం వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షులు వసంతకుమార్ రెడ్డి, న్యాయవాది సీహెచ్ నాగిరెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరం దేవుని సన్నిధిలో కార్యక్రమం నిర్వహించటం ఎంతో అభినందనీయమని సుబ్బలక్ష్మి, రమణిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం.రామాంజనేయులు, జి.అమరకుమార్, జీవీజీ కృష్ణమూర్తి, బుద్ధారెడ్డి, కృష్ణారెడ్డి, ఎస్ బసివిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధనుర్మాస పూజలు





సత్తెనపల్లి: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీవారి ఆలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో కనుల పండుగగా పూజలు నిర్వహిస్తున్నారు. పట్టణంలోని వడవల్లి శ్రీ రామాలయం శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం శ్రీవారికి గంధంతో చందన అలంకరణ, సీతా రామ, లక్ష్మణ, కోదండ రామస్వామిలకు శ్వేత వర్ణ అలంకారం చేపట్టారు. రైల్వేస్టేషన్‌రోడ్ లోని శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవారికి నవనీతం అలంకరణ చేపట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

బొల్లవరంలో నేడు రైతు సదస్సు

ముప్పాళ్ళ: మండలంలోని బొల్లవరం గ్రామంలో ఈ నెల 2వ తేదీన రైతు సదస్సు జరుగుతుందని తహసీల్దార్ ఎం.భవానీశంకర్ బుధవారం తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు గ్రామసచివాలయం వద్ద జరిగే సదస్సులో రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చన్నారు.

నూతన సంవత్సరానికి ఘన స్వాగతం

- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, క్యాండిల్ సర్వీస్
- వాడవాడలా నూతన సంవత్సర వేడుకలు



కేసానుపల్లి లూథరన్ చర్చిలో క్యాండిల్ సర్వీస్ చేస్తున్న దృశ్యం

దాచేపల్లి: నూతన సంవత్సర వేడుకలు మండల వ్యాప్తంగా బుధవారం జరుపుకున్నారు. మండలంలోని కేసానుపల్లి క్రీస్తు లూథరన్ చర్చిలో పాస్టర్ జీఎస్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ క్యాండిల్ సర్వీస్ చేపట్టారు. ప్రభువైన ఏసుక్రీస్తుని ఆరాధించటం ద్వారా అందరి జీవితాలు నూతనంగా మార్పుబడతాయని పాస్టర్ ప్రసన్నకుమార్ చెప్పారు. నడికుడి హోసన్నా మందిర్‌లో పాస్టర్ బాబన్న ఆధ్వర్యంలో నూతన సంవత్సర ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. సండే స్కూల్ చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. నడికుడి లూథరన్ చర్చిలో పాస్టర్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్లు కేఎస్ డేవిడ్‌రాజు, మోజేష్, జయపాల్ తదితరులు నూతన సంవత్సర వేడుకలు జరిపించారు. నారాయణపురంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా కేక్ కట్ చేశారు. పలుచోట్ల భారీ కేక్‌లను వివిధ పార్టీల నాయకులు కట్ చేశారు. యువకులు నూతన సంవత్సర సంబరాలు ఆడంబరంగా జరుపుకున్నారు. మండలంలోని గామాలపాడు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు పాలకమండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తిని పలువురు కలిసి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ మూలగొండ్ల కృష్ణకుమారి, నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్‌బాషా, కొమెర బత్తిన అన్నపూర్ణ, ఎంపీపీ కందుల జాను, వైస్ ఎంపీపీ తండా అబ్దుల్‌సత్తార్, సొసైటీ చైర్మన్ బత్తుల లింగారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, మాజీ జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గొట్టిముక్కల పెదహనిమిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాకీర్‌హుస్సేన్, మాజీ సర్పంచ్‌లు మందపాటి రమేష్‌రెడ్డి, బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, నాయకులు షేక్ ఖాదర్‌బాషా, కొమెరబత్తిన విజయ్‌కుమార్, కొలా జంపాలరెడ్డి, తిరుపతిరెడ్డి, నెల్లూరి కోటేశ్వరరావు, బొడ్డు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులు, వితంతువులకు చీరలు పంపిణీ

మాచవరం: నూతన సంవత్సరం సందర్భంగా మండల కేంద్రమైన మాచవరంలో జీసస్ గాస్పెల్ మినిస్ట్రీస్ చర్చిలో చింతలపూడి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతువులకు బుధవారం చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పల్నాడు హాస్పటల్ అధినేత, వైఎస్సార్‌సీపీ నాయకుడు చింతలపూడి అశోక్‌కుమార్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమంలో పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో చర్చి పాస్టర్ పేరం సుందరరావు, గ్రామ సర్పంచ్ రాగిడి నరేష్, గ్రామ పెద్దలు అంబటి కోటయ్య, వంకాయల రమేష్, శేషు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల్లో నూతన సంవత్సర పూజలు

పిడుగురాళ్ల రూరల్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జంట గ్రామాలైన శ్రీనివాసనగర్, అయ్యప్పనగర్‌లో వేంచేసియున్న ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం, అయ్యప్పస్వామి దేవాలయం, సాయిబాబా దేవాలయం భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా అన్నదానం, సాయంత్రం మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.



పాలువాయి లూథరన్ చర్చిలో నూతన సంవత్సర వేడుకల్లో జెడ్పీ వైస్ చైర్మన్ శౌంరిరెడ్డి



దాచేపల్లి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో నాయకులు

కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలి

పాలువాయి(రెంటచింతల): నూతన సంవత్సరంలో ప్రజలందరి జీవితాలలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శౌంరిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పాలువాయి గ్రామంలో నున్న ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ చర్చిలో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పాస్టర్ కటికల సువర్ణరాజు నేతృత్వంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు నూతన సంవత్సరంలో మేలు జరగాలని కొవ్వొత్తులను వెలిగించి ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు యర్రెద్దు శ్రీనివాస రెడ్డి, శౌంరిరెడ్డి గురువారెడ్డి, దూదేకుల మస్తాన్, గుంటా నరేంద్రారెడ్డి, గుంటా నాగిరెడ్డి, జొన్నలగడ్డ కనకయ్య, జె.సైదులు, ఎస్.గణేష్, భక్తులు పాల్గొన్నారు.



ఏసు మార్గంలో నడిచి దేవుని బిడ్డలుగా జీవించాలి

రెంటచింతల: ప్రపంచ మానవాళిని పాపముల నుంచి రక్షించుటకై భూలోకంలో జన్మించిన యహోవా కుమారుడైన ఏసయ్య మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించి నూతన సంవత్సరంలో పాపములకు దూరంగా దేవుని బిడ్డలుగా జీవించాలని స్థానిక ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ చర్చి పాస్టర్ డేగల దేవానందం అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా చర్చిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాస్టర్ దేవానందం మాట్లాడారు. క్రీస్తు దీవెనలు పొందుటకు తోటి వారి పట్ల ప్రేమ, దయ, కరుణ, జాలి, సేవా భావం కలిగి ఉండాలని దేవుని వాక్యాన్ని వివరించారు. కొత్త సంవత్సరానికి భక్తులు క్రీస్తు గీతాలను పాడుతూ స్వాగతం పలికారు. అనంతరం ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చర్చి డెలిగేట్లు, చర్చి పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

చర్చిల్లో నూతన సంవత్సర వేడుకలు

మాచర్ల: పట్టణంలోని ఆయా చర్చిల్లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. బుధవారం పట్టణంలోని 70 చర్చిల్లో ఆయా చర్చి పాస్టర్ల ఆధ్వర్యంలో ప్రార్థనలు చేసిన క్రైస్తవులు నూతన సంవత్సర వేడుకలను ప్రత్యేకంగా జరుపుకున్నారు. పట్టణంలోని లూథరన్ చర్చిలో పశ్చిమ సినడ్ బిషప్ చాట్ల ఐజయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తెలుగు బాప్టిస్టు చర్చిలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, సంఘ కాపరి రెవ.రవికుమార్, కౌన్సిలర్ మాచర్ల సుందరరావు, సొసైటీ కాలనీలో క్రిస్మస్‌కు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ది లెమెన్ ఇవాంజలికల్ చర్చి, కేసీపీ రహదారిలోని ఆర్‌సీఎం చర్చిలో ఫాదర్ కొమ్మారెడ్డి రాయపరెడ్డి, 20వ వార్డులోని బేతేలు మందిరంలో జాన్ వెస్లి, 10వ వార్డులోని జీబీపీఎఫ్ చర్చిలో క్రైస్తవులు, మరనాత చర్చి, సాగర్ రోడ్డులోని ది లెమెన్స్ చర్చి, పెంతెకోస్తు, 24వ వార్డులో పాస్టర్ ఎలీషా ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణంలోని ఆయా వార్డుల్లో పాస్టర్ల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. సెరిన్ కాలనీలో పాస్టర్ వేల్పుల దానియేలు, వినాయకుని గుట్టలో పాస్టర్ వేల్పుల గురవయ్య, 9వ వార్డులోని చర్చిలో పాస్టర్ ప్రవీణ్‌కుమార్, వార్డు కౌన్సిలర్ మందా సంతోష్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేక్‌లు కట్ చేసి క్రీస్తును కీర్తిస్తూ, ప్రత్యేక ప్రార్థనలతో పాటు ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుంచే అనేక మంది క్రైస్తవులు చర్చిలకు తరలివచ్చారు. ఒకరికొకరు అభినందనలు తెలుపుకుంటూ చర్చిల్లో ప్రార్థనల్లో పాల్గొన్నారు. మంగళవారం అర్ధరాత్రి ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

సాగర్‌మాత ఆలయంలో న్యూ ఇయర్ వేడుకలు

విజయపురిసౌత్: స్థానిక సాగర్‌మాత ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులనుద్దేశించి సందేశమిస్తూ మోసం, దుష్ట వాంఛలతో కూడిన పాత జీవితాన్ని వదిలివేయాలన్నారు. సత్యమైన నీతిని, పరిశుద్ధతను కలిగి దేవుని పోలికగా సృజింపబడిన కొత్త స్వభావాన్ని కలిగి ఉండాలన్నారు. దేవున్నే తన మాతృగర్భమునే మందసంలో మోసిన తల్లి మరియమాత అని అన్నారు. ఈ నూతన సంవత్సరంలో దేవుని బిడ్డలు చల్లగా జీవించేలా ఆ తల్లి దీవెనలు ప్రతి ఒక్కరికి కలగాలని ప్రార్థన చేశారు. ముందుగా ఆలయంలో నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. దివ్యబలిపూజా కార్యక్రమంలో ఫాదర్ జోసఫ్ తంబి, సిస్టర్స్, ఆలయ కమిటీ సభ్యులు దుగ్గెంపూడి ఇన్నారెడ్డి, మాలపాటి మరియదాసు, భక్తులు పాల్గొన్నారు.

గురజాలలో...

గురజాల: నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఆనందంగా జరుపుకున్నారు. విద్యార్థినులు, యువతులు పాఠశాలల్లో, ఇళ్ల ముంగిటలో అందమైన ముగ్గులు వేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, నాయకులు ప్రజలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువతీ యువకులు మంగళవారం రాత్రి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కటింగ్‌లు, బాణసంచా మోతలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. మహిళలు పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ రంగు రంగుల ముగ్గులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. మంగళవారం అర్ధరాత్రి చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని దేవాలయాలను ఆయా కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. వేకువజాము నుంచే భక్తులు దేవాలయాల వద్ద బారులు తీరారు. ప్రభుత్వ కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలను అధికారులు, సిబ్బంది జరుపుకున్నారు.

- నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రెవెన్యూ డివిజనల్ అధికారి మురళీకృష్ణని డివిజన్ పరిధిలోని తహసీల్దార్‌లు, వీఆర్వోలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డీఎస్పీ జగదీష్‌కు సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతి ఒక్కరూ విజయం వైపు అడుగులు వేయాలి

మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: ప్రతి ఒక్కరు విజయం వైపు అడుగులు వేయాలని గురజాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఏర్పాటు కార్యక్రమంలో గురజాల నియోజకవర్గంలోని గురజాల, దాచేపల్లి, పిడుగురాళ్ల, మాచవరం పట్టణ, మండలాలకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిని సన్మానించి, పుష్పగుచ్ఛాలను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరు ముందడుగు వేసి కష్టపడాలని తెలిపారు. గత చేదు అనుభవాలను గుర్తుంచుకొని నూతన సంవత్సరంలో నూతనోత్సాహంతో ప్రతి ఒక్కరు విజయం వైపు అడుగులు వేయాలన్నారు. అలాగే గురజాల నియోజకవర్గంలోని ప్రజలందరు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. హాజరైన ప్రతి ఒక్కరికి మాజీ ఎమ్మెల్యే కాసు ఆలింగనం చేసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కన్వీనర్లు చింతా వెంకట రామారావు, చల్లా పిచ్చిరెడ్డి, డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్, రేపాల శ్రీనివాసరావు, యెనుముల మురళీధర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్‌లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మాజీ డైరెక్టర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, వార్డు మెంబర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి



చీరలు పంపిణీ చేస్తున్న చింతలపూడి అశోక్‌కుమార్ తదితరులు



శ్రీనివాసనగర్‌లోని సాయిబాబాను దర్శించుకుంటున్న భక్తులు



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న పశ్చిమ సినడ్ బిషప్ చాట్ల ఐజయ్య



తెలుగు బాప్టిస్టు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న క్రైస్తవులు



రెంటచింతల లూథరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న పాస్టర్ దేవానందం



రెంటచింతల లూథరన్ చర్చిలో నూతన సంవత్సర ప్రత్యేక ప్రార్థనల్లో భక్తులు



సాగర్‌మాత ఆలయంలో నూతన సంవత్సర సందేశం అందిస్తున్న విచారణ గురువులు జోసఫ్

పలు సంఘాల నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ



ఎస్టీయూ ఉపాధ్యాయుల క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ నాయక్



ఉపాధ్యాయుల పాకెట్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ అల్లి సురేష్

మాచర్ల రూరల్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఉద్యోగ, ఉపాధ్యాయుల సంఘాల నాయకులు అధికారులచే నూతన సంవత్సర క్యాలెండర్లను బుధవారం ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ నాయక్, ఎంఈఓ కార్యాలయ ఆవరణలో ఎంఈఓ అల్లి సురేష్ చేతుల మీదుగా ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు జి.గంగాధర్‌బాబు, భాస్కర్‌బాబు, రాజశేఖర్, ఎక్స్‌మస్ జాన్, మధుసూదనరావు, సిలార్ అహమ్మద్, బాలునాయక్ తదితరులున్నారు. పెన్షనర్స్ భవనంలో ఏపీటీఎఫ్ ఉపాధ్యాయుల వార్షిక క్యాలెండర్లను రిటైర్డ్ డిప్యూటీ డీఈఓ గాదె రామకృష్ణారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అధ్యాపకులు జక్కిరెడ్డి మర్రెడ్డి, ఏపీటీఎఫ్ నాయకులు సీహెచ్ కోర్లయ్య, కృష్ణారావు, పిచ్చయ్య తదితరులున్నారు.



ఏపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

దేవునిపై విశ్వాసంతో జీవించాలి

అమరావతి: మనిషి తన ఐహిక కోర్కెలను విడిచిపెట్టి దేవుని యందు విశ్వాసంతో ఉండి, ప్రశాంత చిత్తంతో జీవించాలని ఆర్‌సీఎం చర్చి ఫాదర్ వినోద్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని వైకుంఠపురం గ్రామంలో ఆర్సీఎం చర్చి ప్రతిష్ఠ ఉత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా ఉత్సవాలను నిర్వహించారు. ఉదయాన్నే ప్రార్థనా కార్యక్రమాలలో భాగంగా ఫాదర్ వినోద్‌కుమార్, థామస్‌ల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో దివ్య పూజాబలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ అందరూ దైవం పట్ల విశ్వాసంతో తోటి మానవుల పట్ల కరుణతో జీవించాలన్నారు. సాయంత్రం భక్తులచే ఒత్తుల సమర్పణ, రాత్రి ప్రత్యేకంగా విద్యుత్‌దీపాలు, పూలతో అలంకరించిన దివ్యరథంపై ఏసుప్రభువు, మేరీమాత విగ్రహాన్ని ఉంచి పురవీధులలో ఘనంగా తేరు ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గురువులు, సంఘపెద్దలు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఎమ్మెల్యే యరపతినేనికి శుభాకాంక్షలు



పిడుగురాళ్ల: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు బుధవారం నాయకులు, అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని కాకతీయ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలకు ఎమ్మెల్యే హాజరు కావటంతో నాయకులు, అధికారులు హాజరై ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఓవరాల్ చాంపియన్స్‌గా తిరుమల ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు



పిడుగురాళ్ల: గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ గుంటూరు ఆధ్వర్యంలో గుంటూరులోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో అండర్-16 ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, త్రో బాల్, అండర్-14 అథ్లెటిక్స్, అండర్-12 అథ్లెటిక్స్‌లో స్థానిక తిరుమల ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించిన టీమ్‌గా నిలిచారని ప్రిన్సిపాల్ కె.సురేష్ బుధవారం తెలిపారు. ఈ విజయంలో పాలు పంచుకున్న విద్యార్థులను, ఉత్తమ శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులను కళాశాల డైరెక్టర్ బొల్లా గిరిబాబుతో పాటు ప్రిన్సిపాల్స్ అభినందించారు. కష్టపడి ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించినందుకు విద్యార్థులను అభినందించారు.

రామాలయంలో ధనుర్మాస పూజలు

మాచర్ల: పట్టణంలో వేంచేసియున్న కోదండ రామాలయ నూతన కార్యవర్గం దేవాలయంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావుతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీని పోలూరి అభినందించారు. ధనుర్మాసం సందర్భంగా గోదాదేవి అమ్మవారికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన మున్సిపల్ చైర్మన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు పోలిశెట్టి పిచ్చయ్య, అధ్యక్షుడు బచ్చు రామారావు, సెక్రటరీ బాల కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు తిరివీధి వెంకట నాగేశ్వరరావు, ఆంజనేయులు, కర్నాటి అప్పారావు, పోలూరి వెంకటేశ్వర్లు మారం శ్రీను, మేడం శివరామకృష్ణ తదితరులున్నారు.



మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావును సన్మానిస్తున్న రామాలయ కమిటీ సభ్యులు

బూజుపురుగు తెగులును నివారించండి

అమరావతి: మండల పరిధి గ్రామాలలో సాగు చేస్తున్న కంది పైరు ప్రస్తుతం పూతపిందెల దశలో ఉందని వాటిని ఆశించే బూజుపురుగు తెగులుపై అప్రమత్తంగా ఉండి వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి అహ్మద్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కందిపైరులో పూతను ఆశించి బూజులో ఉండే సన్న పురుగు నివారణకు నువాన్, మోనోక్రోటోఫాస్‌లను సిఫార్సు చేసిన మోతాదులో పిచికారీ చేయాలన్నారు. అలాగే లద్దె పురుగు నివారణకు హోస్టాథియాన్‌ను పిచికారీ చేస్తే మంచి ఫలితముంటుందన్నారు.